భద్రాద్రికొత్తగూడెం
బుధవారం 29 నవంబర్ 2023

జజ్జనకరి జజ్జనకరి జనాలే..

ఆఖరిరోజూ అదే జోరు

ఉమ్మడి జిల్లాలో హోరెత్తిన బీఆర్ఎస్ అభ్యర్థుల ర్యాలీలు, రోడ్ షోలు
జై తెలంగాణ.. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు
ర్యాలీలకు స్వచ్ఛందంగా తరలివచ్చిన యువకులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆఖరి రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థులు మంగళ వారం ఉదయం నుంచే తమ తమ నియోజకవర్గాల్లో స్వచ్ఛందంగా తరలివచ్చిన వేలాది మంది యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహించారు. అభ్యర్థులు వాహనాలపై నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రెట్టించిన ఉత్సాహంతో 'జై తెలంగాణ.. జై కేసీఆర్.. జైజై కేసీఆర్' అంటూ నాయకులు, కార్యకర్తలు, యువకులు నినాదాలు చేశారు. డీజే మోతలతోపాటు ఎటు చూసినా గులాబీ జెండాలే కనిపించడంతో మరింత జోష్ నింపింది.

- నమస్తే నెట్‌వర్క్

వేసూరులో బండి పార్థసారథిరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర

ఇల్లెందు పట్టణంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పక్కన హరిప్రియ

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

బీఆర్ఎస్ అభ్యర్థి వనమా గెలుపు కోసం కొత్తగూడెం నుంచి పాల్వంచ వరకు బైక్ ర్యాలీ చేసిన ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా, అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, బీమా శ్రీధర్ తదితరులు

ఖమ్మం నగరంలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

ఖమ్మం నగరంలో పువ్వాడ అజయ్‌కు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ నాయకులు, అభిమానులు

తిరుమలాయపాలెం మండలంలోని రాజారంలో ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

చండ్రుగొండ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న అశ్వారావుపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

ఖమ్మం నగరంలో ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ సతీమణి వసంతలక్ష్మి

దుమ్ముగూడెం మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న తెల్లం వెంకట్రావుకు పూలు చల్లి స్వాగతం పలుకుతున్న మహిళలు

మధిర పట్టణంలో14వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం నగరంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో విజయకేతనం చూపుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్ తనయుడు

ఇల్లెందు పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ ప్రచారానికి భారీగా హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు